ప్రజల మాట ప్రగతి బాట

బెల్లంపల్లి
నియోజకవర్గం

# దుర్గం చిన్నయ్యను దీవించండి

- బీఆర్ఎస్‌తోనే మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార
- తాండూర్‌లో ఇంటింటా ప్రచారం


తాండూర్‌లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అవ్వను కోరుతున్న ఎమ్మెల్యే సతీమణి జయతార, బీఆర్ఎస్ నాయకులు

తాండూర్, నవంబర్ 18 : అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే నాయకుడు బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, మరో సారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి దుర్గం జయతార అన్నారు. ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయరావు, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, కో ఆప్షన్ సభ్యుడు రహ్మత్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ మంగపతి సురేశ్‌బాబు, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు దాగాం శంకరమ్మ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె శనివారం దుర్గం చిన్నయ్యకు మద్దతుగా తాండూర్ ఐబీలో ఇంటింటా, వ్యాపార సముదాయల్లో, వారసంతలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే పనులపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బీఆర్ఎస్ సర్కారు అండగా నిలిచిందన్నారు. రైతాంగం, పరిశ్రమలు, అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. మరోసారి ఆశీర్వదించి దుర్గం చిన్నయ్యకి భారీ మెజార్టీ ఇచ్చి అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పూదరి నవీన్‌కుమార్, ధరావత్ సాగరిక, ఏల్పుల రజిత, ఎంపీటీసీ పెర్క రజిత, మాజీ వైస్ ఎంపీపీ దుర్గం మంగ, మంగపతి రమ్య, కోల జ్యోతి, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ వస్తేనే మరింత అభివృద్ధి**

మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని, ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్య గెలుపుతోనే బెల్లంపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో ప్రగతి సాధ్యమని జడ్పీటీసీ సాలిగామ బానయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దత్తాత్రేయరావు, మాజీ జడ్పీటీసీ మంగపతి సురేశ్‌బాబు, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు దాగాం శంకరమ్మ, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ సతీశ్ అన్నారు. శనివారం తాండూర్‌లో బానయ్య, దత్తాత్రేయరావు, పూదరి నవీన్‌కుమార్, మంగపతి సురేశ్‌బాబు, పెర్క రాజన్న, మాదారం గ్రామపంచాయతీ పరిధిలో బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, అచ్చలాపూర్‌లో గట్టు సంతోశ్‌కుమార్, దాగాం శంకరమ్మ, దాగాం నారాయణ, దాగాం పాపయ్య కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. పూటకో పార్టీ మారుస్తూ, గంటకో మాట మాట్లాడే గడ్డం వినోద్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి ఆ నియోజక అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. అధికారం కోసం అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. దుర్గం చిన్నయ్య రెండు సార్లు గెలిచి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రభుత్వం నుంచి వందల కోట్లు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. ఈ ప్రచారాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓటేయండి**
**-ఎమ్మెల్యే సతీమణి జయతార ప్రచారం**

బెల్లంపల్లి, నవంబర్ 18: నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య సతీమణి జయతార కోరారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమగ్రంగా ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను తయారు చేశారని గుర్తు చేశారు. సింగరేణి స్థలాల్లో పట్టాలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకే ఈ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చేవారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, కార్యకర్తలున్నారు.


బెల్లంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి జయతార


**పెద్దనపల్లి, సోమగూడెం(కే)లో బీఆర్ఎస్ ప్రచారం..**

కాసిపేట, నవంబర్ 18 : కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీలోని సోమగూడెం కొత్త కాలనీతో పాటు సోమగూడెం(కే) గ్రామ పంచాయతీలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బెల్లంపల్లి ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, గ్రామ అధ్యక్షుడు వెల్డి శ్రావణ్ కుమార్, నాయకులు చింతల భీమయ్య, బూడిద రమేశ్, రెడ్డి కనకయ్య, యూత్ ప్రెసిడెంట్ పులికోట వంశీ కృష్ణ, ప్రశాంత్, చింతల రమా, కంట శేఖర్, బూడిద రోజ, చీడుల లచ్చన్న, బచ్చల మనోహర, తిరుమల తదితరులు పాల్గొన్నారు.


తాండూర్‌లో మిర్చీలు వేస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి జయతార


తాండూర్ : ప్రచారం చేస్తున్న బానయ్య, దత్తాత్రేయరావు, సురేశ్‌బాబు, నాయకులు


తాండూర్ : అచ్చలాపూర్‌లో ప్రచారం చేస్తున్న శంకరమ్మ, నారాయణ, సంతోష్, పాపయ్య, బీఆర్ఎస్ శ్రేణులు


కాసిపేట : పెద్దనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేయూత

బెల్లంపల్లి, నవంబర్ 18: మృతి చెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే, బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య చేయూతనందించారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు అంబేద్కర్ రడగంబాల బస్తీకి చెందిన రాజ సమ్మయ్య అనారోగ్యంతో చెందాడు. కడు పేదకుటుంబం కావడంతో దహన సంస్కా రాలకు ఆయన కుటుంబానికి కౌన్సిలర్ శ్రీనివాస్ ద్వారా రూ. 10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించాలి

- బెల్లంపల్లి ఏసీపీ సదయ్య


కన్నెపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ఏసీపీ, పోలీసులు

కన్నెపల్లి, నవంబర్ 18 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య పేర్కొన్నారు. శనివారం కన్నెపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఎస్సీ కాలనీ, మన్నెవాడ, గౌండ్లవాడ, బోయవాడ మీదుగా బారెవాడ వరకు వుమెన్ బెటాలియన్, సీఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బందితో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ శ్రీనివాస్, భీమిని, కన్నెపల్లి, మాదారం, తాండూర్ ఎస్ఐలు ప్రశాంత్, నరేశ్, అశోక్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## భీమిని మండలంలో..


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

భీమిని, నవంబర్ 18 : ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తాండూర్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం భీమిని పోలీస్‌స్టేషన్‌పరిధిలో పోలీసులు, వుమెన్ బెటాలియన్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. సమస్యలుంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిని, కన్నెపల్లి, మాదారం, తాండూర్ ఎస్ఐలు ప్రశాంత్, నరేశ్, అశోక్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సరిహద్దులో పోలీసుల కూంబింగ్


పడవల ద్వారా వచ్చిన ప్రయాణికులను తనిఖీ చేస్తున్న పోలీసులు

వేమనపల్లి, నవంబర్ 18 : ఎన్నికలు నేపథ్యంలో మహారాష్ట్ర – తెలంగాణ సరిహద్దులో ఉన్న వేమనపల్లి మండలంలోని ప్రాణహిత తీరం వెంబడి నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. మహారాష్ట్రలో మావోయిస్టుల ప్రాబల్యం ఉండడంతో నది దాటి మండలంలోనికి చొరబడకుండా ముందస్తుగా ముమ్మరంగా కూంబింగ్ నిర్వహించినట్లు తెలిపారు. పడవల ద్వారా రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులను తనిఖీ చేసి, వారికి వివరాలు సేకరించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.